ఆఖరి వీడ్కోలు

పోలంపల్లి శాంతాదేవి

(గత సంచిక తరువాయి)

స్వప్న కటువుగా అంది: "ఆపేవాళ్ళు లేనంత మాత్రాన ఆడది అంతగా చెడిపోతుందని మీ ఉద్దేశ్యమా? ఇందాకా 'నేనంత చవటననుకొన్నావా' అన్నారే-ఆమాట ఇప్పుడు కరక్టే ననిపిస్తోంది!"

"నోటికి ఎంతొస్తే అంతా కూస్తే..." మాధవ్ చెయ్యెత్తబోయి విరమించుకొన్నాడు.

"లేకపోతే ఏమిటండీ? భార్యని ప్రియుడి దగ్గరికి పంపించడం సహృదయత అనిపించుకోదు, మగవాడి చవటతనం నిరూపిస్తుంది."

"పతివ్రతలా మాట్లాడకు," కస్సుమన్నాడు.

"పతివ్రతకీ పతితకీ పూర్తి నిర్వచనం మీకు తెలుసా?"

"ఓటి కుండకు చప్పుడెక్కువన్న సంగతి నీకు తెలుసా?"

ఈ మాటతో స్వప్నకి తగిలిన అఘాతం అంతా ఇంతాకాదు, మసిపూసినట్టుగా ఆమె ముఖం నల్లగా మాడిపోయింది. దుఃఖం గొంతుదాకా ఎగదన్నుకురాగా అతడి ముందు ఏడవడం ఇష్టంలేక సూట్‌కేస్ తెరిచి బట్టలు

తీసుకొని స్నానంచేసే నెపంతో బాత్ రూం వెదుకుతూ బయల్దేరింది. బాత్ రూం కనిపించగానే అందులో దూరి తలుపు మూసుకొని మనసార ఏడ్చేసింది.

ఆడది ప్రేమలో పడితే ఎంత వికృష్టంగా చూడబడుతుంది? శారీరకంగా చెడక్కర లేదు. మానసికంగా ఒక పురుషుడి ఆకర్షణకు లోనైతే చాలు. నీతిమాలిన దాని కింద, నికృష్టురాలి క్రింద లెఖ్ఖ కట్టేస్తారు, మనసు చలించినంత మాత్రాన నీతిమాలిన దయ్యేట్టయితే ఈ ప్రపంచంలో కాగడా వేసి వెదికినా ఒక్క ప్రతివ్రతను కూడా పట్టుకోలేరు ఈ మగవాళ్ళు! ఆడదాని హృదయంలోకి చూడగల దివ్యదృష్టే వీళ్ళకుంటే భార్య, చెల్లెళ్ళు, తల్లులూ, వదినలూ—అందరూ పతితల క్రిందికి వస్తారు!

అప్పుడు ఆడవాళ్ళందరిని త్యజించి ముక్కు మూసుకొని అడవుల్లోకి వెళ్ళిపోతారా ఈ మగధీరులు!

మాధవ్ తనని ఎంత అవమానించినా సరే, ఎంత చులకనచేసి మాట్లాడినా సరే అతడి అంతు తేల్చుకోనిదే వెళ్ళదు! ఒక నిశ్చయానికి వచ్చిన స్వప్న నిబ్బరం తెచ్చుకోగలిగింది.

ఆ బాధలో, దుఃఖంలో, కసిలో, చల్ల టినీళ్ళు తలనిండా గుమ్మరించుకొని శాంతపడింది స్వప్న. బాత్ రూం తలుపు తెరుచుకొని ఇవతలికి వచ్చేసరికి ఆమె ముఖం తేటపడి మామూలుగా అయింది.

వైర్ బాగ్ లోంచి టాయిలెట్ సామాను ఇవతలకితీసి పదినిముషాల్లో అలంకరణ, ముగించింది స్వప్న.

ఉన్నది ఒకటే రూం గనుక గత్యంతరం లేనట్టుగా కుర్చీలో కూలబడి న్యూస్ పేపర్ అడ్డం పెట్టుకొన్నాడు మాధవ్.

బల్లమీద ఫ్లాస్కు, కప్పుసాసర్లు రెడీగా ఉన్నాయి.

వేడి వేడిగా ఒక కప్పు టీ తీసుకొని అలసటనీ, తలనొప్పినీ పోగొట్టుకోవాలని ఉన్నా అభిమానంతో ముట్టుకోదలచలేదు స్వప్న. తనూ ఓ కుర్చీలో కూర్చొని టేబిల్ మీదున్న మాగజైన్ చేతిలోకి తీసుకొంది.

మాధవ్ కాస్త తగ్గినట్టుగా లేచాడు. రెండు కప్పుల్లో టీ పోసి ఒకటి స్వప్న దగ్గరుంచాడు.

"తీసుకో. చల్లారిపోతుంది."

"అక్కర్లేదు."

"అంత అభిమానస్తురాలివి నా దగ్గరికి ఎందుకు వచ్చావ్?"

"వచ్చాను. పోతాను కూడా. కాని, నా ఒక్క ప్రశ్నకు మీరు జవాబు చెప్పాలి!"

"..............."

"మీ వయసు ముప్పైకి రెండు తక్కువ! యువకులై ఏ పది పన్నెండు సంవత్సరాలలో అయిఉంటుంది! ఈ పది పన్నెండు సంవత్సరాలలో ఏ స్త్రీ

మిమ్మల్ని ఆకర్షించలేదా? ఏ స్త్రీతోనూ మీరు దగ్గరి సంబంధం పెట్టుకోవాలని తహతహలాడలేదా?''

''నేనేం అంత చపలుణ్ణి కాదు!''

"అదేం అంత గర్వించాల్సిన సంగతి కాదు లెండి! మీరు మగవారు కారన్న అనుమానం మీకు రాకపోవడం ఆశ్చర్యం! ఏ డాక్టరుకైనా చూపించు కోవాల్సిన మాట!''

''షటప్!''

''ఆడదాన్నై ఉండీ తాళికట్టిన భర్తతో వేరొక పురుషుణ్ణి ప్రేమించానని చెప్ప గలిగాను. నిజం చెప్పడానికి మీకెందుకు భయం?''

మాధవ్ వెటకారంగా అన్నాడు. "నువ్వు నన్ను వదిలేస్తావన్న భయం చేత!"

"తప్పుచేసింది అనే స్త్రీ మీద ఒక రాయి విసరాలన్న కుతూహలాన్ని మించి మరేదీ కలుగదనుకొంటాను మనిషికి. ఆ రాయి విసిరే మనస్తత్వమే చూస్తున్నాను ఈ మాధవ్, బి.ఇ.లో.

"నిజాయితీ వ్యక్తంచేసే గుండె నిబ్బరమే మీకుంటే నాకు నిజం చెప్పండి. ఇన్నేళ్ళ యవ్వనంలో మిమ్మల్ని చలింపజేసిన బలహీనక్షణాలు లేనే లేవా? మీ దగ్గరికి వచ్చిన స్త్రీ లేనే లేదా?"

"నేను బ్రహ్మచారిని కాదు!" ఈ మాట సగర్వంగా చెప్పాలనుకొన్నాడు గాని సూటిగా పదునెక్కిన కళ్ళతో చూస్తున్న స్వప్నముందు కించిత్ సంకోచానికి లోనుకాక తప్పలేదు!

"కాని, నేను కన్యను! మీ ముందు నేను సిగ్గుపడాల్సింది, జంకాల్సింది లేదనుకొంటాను! స్త్రీ ప్రేమ వ్యభిచారంగా, పురుషుడి ప్రేమ శృంగారంగా వర్ణింపబడడం—నిజంగా న్యాయమైందనే అంటారా?"

"న్యాయం సంగతేమోగాని ఇద్దరిని ఆనందపరిచే క్షణాలే పురుషుణ్ణి తప్పించుకొనేలా, ఆడదాన్ని తల్లిగా చేస్తాయి! ప్రకృతిలోనే ఉందికదా పక్షపాతం?"

ప్రకృతి పక్షపాతం చూపించినంత మాత్రాన ఆమెను పతితను చేయాలా ఈ మనుషులు? పురుషుణ్ణి రసికమహారాజులా కీర్తించాలా? ఇదెక్కడి న్యాయం?

"నాకథ అంతదూరం వెళ్ళకపోయినా నన్ను ఇంత హీనంగా, అగౌరవంగా మీరెందుకు చూస్తున్నారు? ప్రేమించడం అంత పాపమా? పెళ్ళికాకముందే బ్రహ్మచర్యం కోల్పోయిన మీకంటే పాపినా?"

"..........."

"నేను స్వరూప్‌ని ప్రేమించాను. పెళ్ళికూడా చేసుకోవాలనుకున్నాను.కాని, కుటుంబం, సంప్రదాయం, మాన మర్యాదలు సంకెళ్ళువేసి వెనక్కిలాగాయి. విడాకులిస్తానంటూ మీ దగ్గరినుండి ఉత్తరం వచ్చేదాకా నేను అదే విషా

దంలో కుమిలినమాట నిజం। పెద్దగీతను చిన్నగీతను చేయాలంటే దానిపక్కన దానికంటే పెద్దగీతను గీయాలన్నట్టు మీ ఉత్తరం చూశాక నా మనసులో స్వరూప్ బాధ మాయమై నా సంసారం ఎలా నిలబెట్టుకోవాలా, నా బ్రతుకు నవ్వులపాలు కాకుండా ఎలా కాపాడుకోవాలా అన్న తాపత్రయం మొదలైంది। అవివాహితగా నా జీవితం ఒక్క కుటుంబంతోనే ముడిపడిఉంటే ఇప్పుడు రెండు కుటుంబాలతో ముడిపడింది।"

"ఇంత ఆలోచన ప్రేమకు ముందు రాలేదా ?"

"వస్తే ఇవాళ మీతో ఇన్ని మాటలు పడాల్సిన అవసరం వచ్చేదికాదు। సుమ పరిమళంలా గుండెలోకి చొచ్చుకువచ్చే ప్రేమను వారించడం ఎవరితరం ? ఈ ప్రేమ నన్ను పిచ్చిదాన్నిచేసి నా కుటుంబం పరువుప్రతిష్ఠలు రచ్చకీడ్చక ముందే నేను నిగ్రహించుకోగలిగాను। నా పెద్దల ఆజ్ఞకు లోబడి మీ ముందు తలొంచి తాళిగట్టించుకోగలిగాను।"

"గొప్పపనిచేశావ్ । దీన్ని త్యాగ మనరు। మనసు ఒకరికిచ్చి శరీరాన్ని యంత్రంగా మార్చి మరొకరితో కాపురంచేయడం మోసం। వంచన। మనసులేని ఒక బొమ్మతో కాపురం చేయాల్సినంత దిక్కుమాలినవాడిని కాదు !"

"నన్ను గాయపరిచేలా మాటలని మాటమీద మాట అనేలా చేశారుగాని, లేకపోతే నా నోటినుండి ఇన్నిమాటలు వొచ్చేవికాదు. నేను వచ్చింది మిమ్మల్ని ప్రార్థించడానికి।మీరు నానుండి విడిపోవడానికే నిశ్చయించుకొంటే ఒక సంవత్సరందాకా ఆగమని నా ప్రార్థన। నేను బొమ్మనో మనిషినో మీకు తెలిసిపోతుంది. ఈ సంవత్సరంలో। ఆ తరువాతకూడా మీరు విడిపోవడానికే నిశ్చయించుకొంటే ఏ కోర్టులూ అక్కర లేదు। నేనే దూరమైపోతాను। నా ప్రేమకథ,నా భర్త ప్రేమకథ, నా భర్త నన్ను త్యజించడం ప్రజలు అసహ్యంగా చెప్పుకోకముందే ఈ ప్రపంచంనుండే వెళ్ళిపోతాను ?"

"బెదిరింపా ?" భుజాలు ఎగరవేశాడు మాధవ్.

"బెదిరింపులకు లొంగి ఏమగాడూ ఆడదాన్ని చేరదీయడన్న సంగతి నాకు తెలుసు. నా ప్రేమకోసం నా కుటుంబం మానమర్యాదలు మంటగలిపే ఇష్టంలేక నేను స్వరూప్‌ని దూరంచేసుకొన్నాను. దూరంచేసుకొనికూడా నేను అనుకొన్నది సాధించలేకపోతే నేను బ్రతకడమెందుకు ?"

"మనిషిని దూరంచేసుకొన్నావేమోగాని మనసులోకూడా దూరంచేసుకోగలవా ?"

"ఏడాది కాలంలో మీరా సత్యం గుర్తించలేరా ?"

"అయితే ఏడాదిపాటు మనం కలిసి ఉండాలంటావు! ఆపైన మనం భార్యా భర్తలంగా జీవించడమో, విడిపోవడమో జరగాలంటావు!"

"అవును, ఇది ఒక అగ్రిమెంటు అనుకొందాం.

"ఆల్ రైట్! నేనెందుకు కాదనాలి?"

స్వరూప్ తన భగ్నప్రణయం గురించి చెప్పిననాటినుండి గుండెలో భగభగలాడుతున్నదేదో కొద్దిగా చల్లారి నట్లనిపించింది మాధవ్ కు ఎవరికో మనసిచ్చి అతడితో ప్రేమవ్యవహారం నడిపిన అమ్మాయి మెడలో తాళికట్టిన తన దౌర్భాగ్యానికి ఎంత విచారించాడో, తన భార్య ప్రేమకథ నలుగుర్లో పడితే తన బ్రతుకు, తన కుటుంబం ఎంత నవ్వులపాలు అవుతుందో ఊహించు కొంటూంటే ఒంటికి కారం రాచుకొన్న ట్టుగా అనిపించేది! నిజంగా ఆనాటి నుండి ఒకవిధమైన నరకం అనుభ వించాడు తను!

స్వప్న చెప్పిన పద్ధతి బాగానేఉంది!

భౌతికంగానే కాదు, మానసికంగా కూడా గతాన్ని ఆమె సమాధిచేయగలిగితే ఆమెతో కాపురం చేయడానికి తనకేమీ అభ్యంతరంలేదు!

స్వప్న డ్యూటీలో జాయిన్ అయింది.

ఇద్దరూ కలిసి మూడురోజులు తిరి గారు ఇంటికోసం. ఒకమాదిరి ఇల్లు దొరికింది.

స్వప్న ఊరికివెళ్ళి పెళ్ళిలో తనకి బహుమతులకింద వచ్చిన సామాను, పుట్టింటివాళ్ళిచ్చిన సామాను తెచ్చు కొంది. అయిదువందలు ఖర్చుచేసి సంసారానికి అవసరమైన మరికొంత సామానుకూడా కొంది. ఒక సెలవు రోజున ఇల్లంతా నీట్ గా సర్దుకొంది. ఆఫీసునుండి వచ్చిన మాధవ్ కి గృహిణి నేర్పరితనం కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న ఇంట్లో సేదదీరినట్టయింది. గోడలకి చక్కని చిత్రపటాలు, కిటికీలకీ గుమ్మా లకీ మంచి డిజైన్లలో ఉన్న తెరలు, చక్కగాఅమర్చిన ఫర్నిచర్—ఇంటి రూపమే మారిపోయినట్టుగా ఉంది.

స్వప్న టీచరేకాదు. మంచి గృహిణి కూడా నన్నమాట!

మనసులో తృప్తిలాంటిదేదో నిండి పోగా ఈజీచెయిర్ లో శరీరం వాల్చాడు.

"ముఖం కడుక్కువస్తే టీ ఇస్తాను!" స్వప్న గుమ్మందగ్గరికి వచ్చి అంది.

"పిక్చర్ కి వెడదామా, స్వప్నా?"

"ఉహుఁ. చాలా అలసిపోయాను. వచ్చే ఆదివారం వెడదాం."పని అలసట ఆమె ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది.

వాడిపోయిన ఆ ముఖం చూస్తూంటే జాలేసింది మాధవ్ కి. బట్టలు మార్చు కొని లోపలికి వచ్చి "చాలా అలిసిపోయి నట్టున్నావు! నేనేమైనా సాయంచేయ గలనా?" అని అడిగాడు.

డికాక్షన్ ఫిల్టర్ చేస్తున్న స్వప్న

చిన్నగా నవ్వింది. "మీ కేం చేతవు తుంది?"

"మరీ మగాణ్ణని అలా తీసివేయకు! తలచుకుకొంటే మాకు చేతగాని విద్యేముంటుంది? ఈ నైట్‌కు నేను వంటచేయనా?"

"మీకు వంట వచ్చా?"స్వప్న కళ్ళలో తెచ్చిపెట్టుకొన్న ఆశ్చర్యం.

"రాదు. నీ శ్రమ పంచుకోడానికి నేనూ వంట నేర్చుకొంటాను. ఇద్దరం బయట కష్టపడి వచ్చేవాళ్ళం. ఇంట్లో నువ్వొకర్తెవే కష్టపడడం న్యాయం కాదు."

ఒక సెలవురోజు మాధవ్ పిక్చర్ ప్రోగ్రాం పెడితే స్వప్న జూపార్క్‌కు వెడదామంది.

సరే నన్నాడు మాధవ్.

తినడానికి కొంచెం ఫలహారం, ఫ్లాస్కులో టీ తీసుకొంది స్వప్న. టీ తాగడానికి గ్లాసులతో సహ వైర్‌బాగ్‌లో సర్దేసి బయల్దేరింది.

పార్కులో అడుగుపెట్టాక ఈ లోకాన్నే మరిచిపోయినట్టుగా అయింది స్వప్న. రంగు రంగుల్లో సుమబాలల సౌందర్యం విరబోస్తూంటె రకరకాల వన్యమృగాలు కళ్ళను తిప్పనీయడం లేదు! ప్రతీదీ చిన్నపిల్లలా చూస్తూ మనసారా ఆనందిస్తున్న స్వప్నను చూస్తూంటే ఆమెపట్ల ఆకర్షణ పెరిగి పోతోంది మాధవ్‌కి. ఏ బాధా తెలియని దానిలా సరదాగా క్షణాలు దొర్లిస్తున్న స్వప్న భగ్నప్రేమిక అంటే ఎవరూ నమ్మరు!

ఈ స్వప్నకి, ఈ సౌందర్యరాసికి తను విడాకులివ్వా లనుకొన్నాడా? ఎన్నో మంచి గుణాలున్న ఈ స్వప్నని తూలనాడింది తనేనా?.... స్వప్నకి విడాకు లివ్వాలనుకొన్న తన ఒకనాటి ఆలోచనకు తనను తాను నిందించుకో సాగాడు మాధవ్. స్వప్న తెలివైంది కాబట్టి తనలా తొందరపడకుండా తన కొక అవకాశం ఇచ్చింది! ఈ అవ కాశంతో తన జీవితాన్ని స్వర్గతుల్యం చేసుకోవాలి!

ఒకనాటి ప్రేమ కథను స్వప్న ఎలా మరిచిపోవాలనుకొందో, అది తనూ మరిచిపోవాలి! ఆమె మనసులో స్వరూప్ స్థానాన్ని తను గెలుచుకోవాలి!

"అకలేస్తోంది! ఇక్కడ కూర్చొని తెచ్చినవి ఖాళీచేసేద్దామా?"

"........................"

"కళ్ళు తిప్పుకోకుండా ఏం చూస్తు న్నారు? ఏం అద్భుతం కనిపిస్తోంది నా ముఖంలో?" విస్మయంతో అడిగింది స్వప్న.

"ఒక సౌందర్య ఖరిణె! ఒక సుగుణాల రాసి!" చూపు తిప్పుకో కుండానే అన్నాడు.

స్వప్న ఫక్కున నవ్వింది. "ఆ నిర్ణయానికి రావడానికి, ఆ బిరుదు లివ్వ

దానికి ఏడాదిలో వారమే దొర్లిపోయిందని మరచిపోకండి!"

ఒక చెట్టుక్రింద బెంచీ దగ్గరకి నడిచింది. వైర్‌బాగ్ లోంచి ఫ్లాస్కు, మిగతా సామాను తీసింది.

డబ్బామూతలో బూందీ పోసి మాధవ్‌కి ఇచ్చింది. మాధవ్ తింటూ అన్నాడు. "నిన్ను తెలుసుకోవడానికి ఏడాది అక్కరలేదు, స్వప్నా! నువ్విచ్చిన అవకాశం నిన్ను పోగొట్టుకొనే దురదృష్టం నుండి తప్పించిందనుకొంటున్నాను!"

"అవకాశం నేను మీ కివ్వలేదు! ఈ అవకాశాన్ని నేనే అర్థించి మీ నుండి పొందాను!"

"నువ్వు పొందిన అవకాశం నా పాలిటి అదృష్టంగా భావిస్తున్నాను!"

"తొందరగా చేసుకొనే నిర్ణయాలెప్పుడూ తొందరగానే పోతాయి!"

ఆ మాటలోని యదార్థం మాధవ్‌ని మరి మాట్లాడనివ్వలేదు!

8

టేబిల్ మీద గడియారంలో రేడియం డయల్ ముళ్ళు రాత్రి పదకొండు గంటల సమయాన్ని సూచిస్తున్నాయి. రాత్రి ఒంటరి తనం ఉక్కిరి బిక్కిరి చేసేస్తుంటే మాధవ్ అసహనంగా బెడ్‌మీద దొర్లుతున్నాను. ఆ వయసుకి సహజమైన ఆకలి, దాహం అతడిని ఉడికించి వేస్తోంటే 'భార్య ఉండీ నాకీ ఒంటరి తనం ఏమిటి?' అనుకోసాగాడు. కాని, స్వప్నని పిలువడానికి సాహసం చాలడం లేదు. తను ఏ కాస్త చిలిపితనం ప్రదర్శించినా కళ్ళలో తీక్షణత, ముఖంలో సీరియస్‌నెస్ చోటు చేసుకొనే స్వప్న తన కోరిక మన్నిస్తుందా!

కరిగిపోతున్న కాలం మాధవ్‌లో కోరికను రగిలిస్తూంటే స్వప్న తన కోరిక మన్నిస్తుందా అన్న మీమాంస తొలగి' నా కోరిక తీర్చకపోతే తనెందుకీ ఇంట్లో? ఆమెను బలాత్కారంగానైనా అక్రమించుకొనే హక్కు తనకుండగా తన శరీరాన్ని ఇంత చిత్రహింస పెట్టుకోవడం ఎందుకన్న ధీమా పెరిగింది.

బెడ్ మీద నుంచి లేచి తూలుతూ వెళ్ళి పక్కగది తలుపు తట్టాడు.

"స్వప్నా! తలుపు తెరూ?"

"..............."

"ఏయ్, స్వప్నా!"

"ఏమిటండి? ఏం కావాలి?" నిద్ర మత్తుగా వినిపించింది స్వప్న గొంతు.

"దాహం వేస్తుంది. మంచి నీళ్ళు కావాలి!"

"టేబిల్ మీద పెట్టానుగా?"

"సరిగా మూత పెట్టలేదు. లైట్ పురుగు పడింది నీళ్ళలో!" అతడి గొంతు మామూలుగా లేదు! ఒక విధమైన వణుకుతో వస్తోంది మాట.

"అబ్బ! నిద్ర వస్తోంది. కిచెన్‌లోకి వెళ్ళి తెచ్చుకోండి."

"ముందు నువ్వు తలుపు తెరు." అతడి కంఠంలో కఠినత్వంతో పాటు అధికారంకూడా చోటుచేసుకొంది.

"ఎందుకు ?"

మాధవ్ పాదం ఎత్తి తలుపు మీద గట్టిగా తన్నాడు. "ముందు తలుపు తీస్తావా లేదా ?"

స్వప్నకి పరిస్థితి అర్థమైపోయింది. మగవాడిలో సహజంగా మేల్కొనే మృగం మేల్కొందని। ఇప్పుడు తను తలుపు తీస్తే ఆ మృగానికి తను ఆహారమైపోతుంది. ఆహారం కావడానికి తను సిద్ధమే. మాధవ్‌కి తనపట్ల కలుగుతున్న ఆకర్షణ ఇక్కడితో ఆగిపోతుంది. మామూలు భర్తగా మారిపోతాడు. ఈ ఆకర్షణ పెరగాలి బాగా పెరగాలి. తనంటే పడిచచ్చేంత పెరగాలి. భవిష్యత్తులో అతడు తనను శంకించలేనంతగా అనురాగ బద్ధుణ్ని చేసుకోవాలి. అప్పుడూ అతనికి తను లొంగడమనేది।

స్వప్న తలుపు దగ్గరగా వచ్చి అంది. "మనం పెట్టుకొన్న గడువు దాటేదాకా రాత్రి పూట ఈ తలుపు తెరుచుకోదండీ।"

"నీ తలకాయ। గడుపు తీసి గట్టున పెట్టు। తలుపు తెరువు। తెరవకపోతే రేపే పంపేస్తాను నిన్ను।" రౌద్రంగా అరిచాడు.

"ఈ గడువు నేను తమాషాకి పెట్టలేదు. మీరు నన్ను అర్థం చేసుకోవాలని, మీలో ఏ అనుమానం మిగలకుండా నన్ను విశ్వసించాలని। మనం భార్యాభర్తలంగా జీవించడం మొదలుపెట్టాక మన మధ్య ఏ విధమైన కలతలూ రాకూడదండీ।"

మాధవ్ స్వరం మృదువుగా మారిపోయింది. "నిన్ను అర్థంచేసుకోవడానికి ఏడాది కాలం అక్కరలేదు, స్వప్నా। నువ్వు నాకు అర్థమైపోయావు। నువ్వు చాలా మంచి అమ్మాయివి

గమనిక

దీపావళి యువ ప్రత్యేక సంచిక వెలువడే సందర్భంగా "క్విజ్" "భావపరిచయ పోటీ" శీర్షికలను ప్రస్తుతానికి ఆపుచేస్తున్నామని తెలియపరుస్తున్నాం.

ఎడిటర్, యువ

నిన్ను భార్యగా పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను!"

"ఉహుం. ఈ ఏడాది గడువు కేవలం మీ కోసమే పెట్టలేదు. నన్ను నేను అదుపులోకి తెచ్చుకోడానికి, స్వరూప్ తలంపు తుడిచివేసుకోడానికి నాకు కొంత కాలం కావాలి! నేను మీ కౌగిలిలో ఉన్నప్పుడు నాలో స్వరూప్ మెదలకుండా ఉండడం కోసం ఈ గడువు నాకు కావాలి! ప్లీజ్! నన్ను అర్థం చేసుకోండి!"

ఈ సమయంలో స్వప్న నోటినుండి స్వరూప్ పేరు వినేసరికి మాధవ్ మైకం వదిలిపోయింది. పళ్ళు పటపట కొరుకుతూ వచ్చి బెడ్ మీద పడ్డాడు. 'దెయ్యం రేపే పంపేస్తాను! ఆ స్వరూప్ తోనే ఊరేగు!" అని గొణుక్కుంటూ.

తెల్లవారింది.

మామూలుగా ఆరు గంటలకల్లా లేచి స్నానం చేసి వంట ముగించింది స్వప్న.

ఎనిమిది అయినా మాధవ్ మాత్రం లేవలేదు!

మెలుకువ అయినా బద్ధకంగా అలాగే పడుకొన్నాడు.

"ఏమండీ!" స్వప్న గదిలోకి వచ్చి పిలిచింది. "లేవండి! ఆఫీసుకు వేళవుతూంది!"

మాధవ్ కళ్ళుతెరవకుండానేఅన్నాడు "ఆఫీసు! ఉద్యోగం! ఎవడికి కావాలి? పోతేపోనీ! జీవితమే నాశనమైపోగా..."

"ఒక ఆడది మోసగించినంత మాత్రాన మగవాడి జీవితం నాశనమౌతుందా? ఈ స్వప్న కాకపోతే మరో స్వర్ణ దొరుకుతుంది మీకు!"

"నా అవస్థ ఏదో నేను పడతాను. ముందు నువ్వు నా ఇంట్లోంచి వెళ్ళిపో!"

"అలాగే పోతాను. ముందు మీరు లేచి ఆఫీసుకు తయారుకండి!"

"ఉహుం. నేనీరోజు ఎక్కడికీ వెళ్ళను!"

"నాలాంటి భార్య దొరకడం మీ అదృష్టమన్నారు!"

"ఇప్పుడనుకొంటున్నాను చాలా దురదృష్టమని!" విసురుగా అన్నాడు.

"ఆ నిర్ణయానికి రావడానికి ఏడాదిలో రెండువారాలే గడిచిపోయాయి!" స్వప్న నవ్వుతూ మాధవ్ మీదినుండి బ్లాంకెట్ లాగేసింది. "లేవండి! ఏకాంతంలో వ్యధ అధికమౌతుంది! అలా నలుగుర్లోకి వెళ్ళిపడితే మిమ్మల్ని మీరు మరిచిపోగలుగుతారు!"

మాధవ్ లేచి గబగబా తనపనులు పూర్తిచేసుకొని భోజనం చేయకుండానే వెళ్ళిపోయాడు. విన్నటిదాకా నడిచిన దినచర్యకు భిన్నంగా. ఇద్దరూ ఒకేసారి భోజనంచేసి ఇంటికి తాళంపెట్టి ఇద్దరూ ఒకేసారి బయల్దేరేవారు!

స్వప్న నుండి ఒక నిట్టూర్పు గుండెల్ని చీల్చుకువచ్చింది. మాధవ్ కి ఎదురుతిరగడంవల్ల అతడిలో ఆకర్షణ పెరుగుతోందా? తరుగుతోందా?

దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు



ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.

మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్–RIN. 34-1710 TL (RR)

స్వప్నతో మాటలు మానేసేవాడు మాధవ్. ఇంట్లో తినడం మానేశాడు, స్వప్న కలుగజేసుకోబేతే విదిలించి వేస్తున్నాడు.

9

సాయంత్రం బడివదిలాక బస్‌స్టాప్‌లో నిలబడింది స్వప్న, బస్సుకోసంచూస్తూ ట్రాఫిక్ చాలా రద్దీగాఉంది రిక్షాలు, ఆటోలు, స్కూటర్లు అన్నీ లైన్‌లో వెళ్ళిపోతున్నాయి!

అంత రద్దీలోనూ....

స్కూటర్‌మీద వెడుతున్న అతడిని చూసి గుండె జల్లుమంది స్వప్నకు అతడుకూడా ఇటుచూశాడు కాని, ఆగలేదు స్కూటర్.

అతడు స్వరూప్ కదూ? అవును. స్వరూపే! లక్షమందిలోనైనా అతడిని తను గుర్తించగలదు! స్వరూప్ తనని చూశాడు. అయినా ఆగలేదు. తనని గుర్తించలేదా? గుర్తించకపోవడమే తన అదృష్టం! తిరిగి అతడు తనకు దగ్గరైతే .... ఊహించు కోవవుటానికే ఇష్టపడలేదు స్వప్న.

కాని, అయిదారు నిమిషాలు గడవక ముందే అతడు తిరిగివచ్చి స్వప్న ముందు నిలబడ్డాడు. నేలమీద కాలానించి "నువ్వు... ఇక్కడ జాబ్‌చేస్తున్నావా, స్వప్నా? వచ్చి ఎన్నిరోజులైంది?" అతడి ముఖంలో కొండంత సంభ్రమం.

జవాబు గొణిగినట్టుగా వచ్చింది స్వప్ననుండి.

ఆమె ముఖం వెలవెలబోతూఉంటే, జీవితంలో ఇంకెప్పుడూ చూడనేమో అనుకొంటున్న తన స్వప్నను మళ్ళీ ఇంత తొందరగా, ఆకస్మికంగా చూడడం వల్ల కలిగిన ఆనందం అతడి ముఖాన్ని చేటంత చేసింది. "ఎక్కడ పని చేస్తున్నావు? నువ్వుండడం ఎక్కడ? నీతో ఎవరొచ్చారు?"

హడావిడిగా ప్రశ్నలవర్షం కురిపిస్తున్నాడు స్వరూప్.

స్వప్న గుండెలమీద పాలిస్టర్ చీర వెనకాల ధగధగలాడుతున్న కొత్త మాయని మాంగల్యాలు లక్ష వోల్టుల కరెంట్ షాక్‌లా తగిలాయి అతడిని.

నెత్తురుచుక్కలేకుండా పాలిపోవడం ఇప్పుడు స్వరూప్ వంతు అయింది. "నువ్వు....నువ్వు ఇంత తొందరగా పెళ్ళిచేసుకోగలిగావా, స్వప్నా?" దెబ్బ తిన్నవాడిలా ఆక్రోశిస్తున్నట్టుగా అడిగాడు. గుండెలో బాకు దిగినబాధ అతడి కళ్ళలో స్పష్టంగా కనిపిస్తోంటే స్వప్న అపరాధిలా తల వాల్చుకొంది.

"ఏ ఊరిచ్చారు నిన్ను? మీ ఆయన కూడా ఇక్కడే పనిచేస్తున్నాడా?"

"నా బస్సు వచ్చేసింది" స్వప్న పరుగెత్తింది అప్పుడే ఆగిన బస్సు దగ్గరికి. బస్సు ఎక్కుతూనే కదిలింది.

ప్రాణంలేని బొమ్మలా చాలాసేపు నిలబడిపోయాడు స్వరూప్

ప్రకృతి రహస్యం కనుగొనబడింది!

ఇది సహజంగా, మృదువుగా మీ వంటి చాయను పెంపొందిస్తుంది

ఫెయిర్ అండ్ లవ్లీలోగల ఒక అపూర్వమైన పదార్థం, మీ చర్మాన్ని నల్లబరిచే ప్రక్రియను ఆపుచేసి, వెనక్కు నెడుతుంది, అదీ సహజంగా, మృదువుగా, సురక్షితంగా. ఇక రోజూ గనక వాడితే, 6 వారాలలో మీ శరీర చాయ యితరులు మెచ్చేలాగ ఎర్రబరుస్తుంది,

ఫెయిర్ అండ్ లవ్లీ -నల్లని చర్మాన్ని ఎర్ర బరచడం కోసం సున్నితమైన తీరు

లింటాస్-FALOV. 9-172 TL

10

"మనుషులింత చిత్రంగా ఎలా మారిపోతారో అర్థంకాదురా! నీ భార్యను తీసుకువచ్చాక నా ఇంట్లో కాపురం పెడతానన్నావు! నాకు హోటల్ తిండి తప్పిస్తానన్నావు! ఆరోజు వెళ్ళి మళ్ళీ ముఖమైనా చూపించావా?" కోటీలో షాపింగ్ చేస్తున్న మాధవ్‌ని పట్టుకొన్నాడు స్వరూప్.

"సారీ రా! మాకు మంచి ఇల్లు దొరికింది."

"మంచిఇల్లు దొరకదని నాఇంట్లో ఉండమన్నానా? వేరే ఇల్లు తీసుకొనేప్పుడైనా నీకు మన స్నేహం గుర్తు రాలేదా!"

స్వరూప్ చనువుగా నిష్ఠూరం చేస్తూంటే ఇబ్బందిగా ముఖం తిప్పుకొన్నాడు మాధవ్. ఇంకా ఆ స్నేహం అలాగే ఉందనుకొంటున్నాడు పిచ్చివాడు! తన భగ్నప్రణయం వినిపించినవాడే పాలు విరిగిపోయినట్టుగా విరిగిపోయింది ఆ స్నేహం! తన భార్య అతడి ఊహల్లో కాపురంచేసే ప్రేయసి అనిపించినప్పుడల్లా ఒంటికి కారం రాచుకొన్నట్టుగా ఉంటుంది!

"లైట్‌గా ఏదైనా తీసుకొందాం" అంటూ మాధవ్‌ని తాజ్‌లోనికి లాక్కుపోయాడు స్వరూప్.

"పెళ్ళి పార్టీ ఇవ్వనే లేదు! ఈరోజు బిల్లు నీదే!"

"నీకిష్టమైనది ఆర్డరివ్వు!"

నాలుగు రకాలకి ఆర్డరిచ్చాడు స్వరూప్. ప్లేట్లు నెమ్మదిగా కాళీచేస్తూ "ఊఁ ఇక చెప్పరా! మీ ఆవిడకు వంట బాగా చేతవుతుందా?" అని అడిగాడు.

"హోటల్ తిండి అంత మొహం కొట్టిందా ఏమిటిరా? పెళ్ళిచేసుకొంటే ఆ బాధ తప్పుతుందికదా!"

"ఈ జన్మకి పెళ్ళిలేదు. ఇల్లాలి చేతి భోజనం తినే అదృష్టం అసల్లేదు! నీలాంటి గృహస్థులు ఒక పూట భోజనానికి పిలిస్తే పరమానంద పడిపోతాను!"

"..........."

"వచ్చే ఆదివారం నీఇంటికి వస్తాను. నువ్వు పిలవాల్సిన అవసరంలేదు. వచ్చి మీ ఆవిడతో స్నేహం చేసుకొంటాను. ప్రతి ఆదివారం మాయింటికి భోజనానికిరా, అన్నయ్యా!' అని ఆవిడ నోటినుండి అనిపించుకువస్తాను!"

"అలాగే రారా!" బలవంతంగా నవ్వు తెచ్చిపెట్టుకొంటూ అన్నాడు మాధవ్. తన భార్య స్వరూప్ ప్రేయసి కాకపోతే, స్వరూప్ తనంతట తను భోజనానికి వస్తాననే పరిస్థితి రానిచ్చేవాడా? వీణ్ణి తమలో ఒకడిగా చేసుకొనేవాడు!

"మొన్న సాయంత్రం స్వప్న కనిపించిందిరా! పెళ్ళిచేసుకొంది. మాట్లాడితే సరిగా మాట్లాడలేదు. బస్సెక్కి-



నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి కోల్గేట్, ప్రపంచమంతటా దంత వైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన, ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే :

మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని వర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను బాక్టీరియాను తొలగిస్తుంది

ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ

హాయినిగొల్పే, తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా రూపొందించేందుకు ప్రపంచంలో ఎక్కువ మంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్నా ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూ ఉంటారు !



సంపూర్ణ దంత రక్షణకోసం కోల్గేట్ టిగార్డ్ టూత్‌బ్రష్‌లను వాడండి. అవి పళ్ళ ఎనామిల్‌ను కాపాడి పళ్ళపైవచ్చే ప్లేక్ బారినుండి రక్షించడంతోబాటు చిగుళ్ళకు రక్షణ సమకూరుస్తాయి మీ కుటుంబంలోని ప్రతివారికీ అనువుగా 8 రకాలలో దొరుకుతాయి

ఒక్క దంతవైద్యులు మాత్రమే
దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.

DCG 64 TE

తు|్రమంది. స్వప్న ఇంత తొందరగా నన్ను మరిచిపోగలిగిందంటే, పెళ్ళికూడా చేసుకోగలిగిందంటే నాకెంత ఆశ్చర్య మనిపించిందో? తాను నన్ను ఎంతో ప్రేమించినట్లే నటించింది! నటనే కాక పోతే ఇంతతొందరగా మరో మగవాడిని జీవితంలోకి ఆహ్వానించగలదా?"

"మొన్నంటే?" తనలో కలిగిన కంపరం పైకి వ్యక్తంచేయకుండా అడిగాడు.

"మంగళవారం సాయంత్రం!"

"మంగళవారం సాయంత్రం!"

స్వప్న ఆరోజు ఇంటికి వచ్చి తలకు గుడ్డచుట్టుకు పడుకోవడం గుర్తు వచ్చింది మాధవ్‌కి. ఆమె కళ్ళు జ్యోతుల్లా ఎర్రబడడంకూడా గుర్తుంది. అయితే ఆరోజు స్వరూప్ కలిశాడన్న మాట స్వప్నకి! ప్రియుడు కనిపించగానే పక్కఎక్కిన స్వప్నను ఏమనుకోవాలి? ఇక్కడ వీడు ప్రేయసికి దూరమై పిచ్చెక్కిపోతుంటే అక్కడావిడ వీడి ఊహలతో విరహబాధ పడుతూ న్నట్టుంది.

వీళ్ళు ఒకసారి కలిసిన వాళ్ళు మళ్ళీ కలువకుండానే ఉంటారా? కధ మళ్ళీ మొదటికి రాకుండానే ఉంటుందా? స్వరూప్ తన మనసునుండి అదృశ్యం కావాలంటే ఏడాది గడువు కావాలంది స్వప్న. ఈ లెఖ్ఖన జీవితకాలం సరిపోదు.

పిలువకపోయినా వస్తానన్న స్వరూప్ ఆ ఆదివారం రానేలేదు.

పెద్ద రిలీప్ ననుభవించింది మాధవ్ మనసు.

మళ్ళీ ఆదివారం రానే వచ్చాడు స్వరూప్.

అతడిని గుమ్మంలో చూడగానే గతుక్కుమన్నాడు మాధవ్. పెదవులకు నవ్వు అతికించుకొని లోపలికి ఆహ్వానించాడు.

గది నలుమూలలా కలియజూస్తూ "అద్దె ఎంత ?" అన్నాడు స్వరూప్.

"రెండు వందలు ! మూడు గదులు, కిచెన్ ఉన్నాయి. అంతా సేపరేట్."

"నీ ఆఫీసుకు దూరం కదా ?"

"మా ఆవిడ పనిచేసే స్కూల్‌కి దగ్గర !"

"ఓ! ఆవిడ ఉపాధ్యాయిని అన్నావు కదూ ?" ఉపాధ్యాయిని పేరు వినగానే తనకి స్వప్న గుర్తుకు వచ్చినట్టుగా అతడి ముఖం విషాదంగా మారింది.

ఆఫీసు విషయాలపై సంభాషణ దొర్లింది మాధవ్ పనిచేస్తున్న ఆఫీసుకే తనకి ట్రాన్స్ఫర్ అయ్యే సూచన లున్నాయని చెప్పాడు స్వరూప్.

(సశేషం)

Printed and Published by A. Chandraseker Rao at 5-9-88, Public Garden Road Hyderabad-500001, for YUVA Publications and Printed at Dolton Press, Public Garden Road, Hyderabad-500 001 Editor: A. SUDHAKARA RAO